బల్దియా టౌన్ ప్లానింగ్‌లో బదిలీలు

వరంగల్, జూలై 25 : బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉద్యోగుల బదిలీలు జరిగాయి. అసిస్టెంట్ సిటీప్లానర్, ఇద్దరు టీపీవో, నలుగురు టీపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఏసీపీ శ్రీనివాస్‌ను గ్రేటర్ హైదరాబాద్, టీపీవో బషీర్‌ను హుజూరాబాద్, కే సుష్మను పరకాల మున్సిపాలిటీకి బదిలీ చేశారు. టీపీఎస్ శ్రావణి సిరిసిల్ల రాజన్న, సంధ్య నర్సంపేట, కావ్య కామారెడ్డి మున్సిపాలిటీలు, ఎం తేజస్విని ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. అలాగే గ్రేటర్ కార్పొరేషన్‌కు వివిధ మున్సిపాలిటీల నుంచి ఆరుగురు బదిలీపై వచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ నుంచి టీపీవోలుగా ఎస్ రజిత, ఇర్షాద్ ఇక్కడికి వచ్చారు. టీపీఎస్‌లుగా భూపాలపల్లి మున్సిపాలిటీ నుంచి పూజారి అవినాశ్, రామగుండం కార్పొరేషన్ నుంచి రాగం సతీశ్, వీ ప్రశాంత్, సిరిసిల్ల నుంచి పీ నవీన్ బదిలీపై వచ్చారు.

'ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలి'

వరంగల్, జూలై 25 : గ్రేటర్ కార్పొరేషన్‌లో నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలను నిలిపివేయాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు బల్దియా అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్‌తో గురువారం చర్చలు జరిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం మున్సిపల్ శాఖలో నాలుగో తరగతి ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించడం సరికాదన్నారు. కార్మికులను అభద్రతకు గురి చేయవద్దని కోరారు. దీనిపై అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్ స్పందిస్తూ కార్మిక సంఘాల డిమాండ్‌ను కలెక్టర్ దృష్టికి తీసుకపోయి ప్రభుత్వానికి నివేదించేలా సహకరిస్తామని తెలిపారు. చర్చల్లో కార్మిక సంఘాల నాయకులు బొట్ల భిక్షపతి, ఏల్పుల ధర్మరాజు, వేల్పుల సారంగపాణి, మున్నంగి రఘు, తెలకపల్లి మూర్తిరాజు, జన్ను ప్రకాశ్, పుల్లా రమేశ్, నమిండ్ల కృష్ణాస్వామి, రమేశ్, షమీం తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి

కాశీబుగ్గ, జూలై 25: ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుండాలని హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు బొజ్జారపు రామకృష్ణ అన్నారు. కాశీబుగ్గలోని ప్రభుత్వ నరేంద్రనగర్ హైస్కూల్ విద్యార్థులకు గురువారం సంస్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సాయి సుశాంత్ పుట్టిన రోజు సందర్భంగా 200 కంపాక్స్ బాక్స్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్ ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తస్మిన్ సుల్తానా, శ్రీవాణి, సతీశ్‌కుమార్, ఝాన్సీ, కుమారస్వామి, శ్రీనివాస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

బొందమ్మ (ఫైల్)

నర్సంపేటరూరల్, జూలై 25: లక్నేపల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు గొడిశాల బొందమ్మ(101) గురువారం మృతి చెందింది. ఆమెకు ఇటీవల కాలు విరగడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందించారు. ఆరోగ్యం మెరుగుపడక బొందమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి ఐదుగురు కుమారులు, ముగ్గురు కమార్తెలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

గీసుగొండ, జూలై 25: రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన గంగదేవిపల్లి శివారులోని భారత్ పెట్రోల్ పంపు వద్ద వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సంగెం మండలం నార్లవాయికి చెందిన మెట్టుపల్లి ఐలయ్య బైక్‌పై వరంగల్‌కు వెళ్తున్నాడు. వరంగల్ నుంచి నర్సంపేట వైపు వస్తున్న ఆటో బైక్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న వరంగల్ చింతల్‌కు చెందిన రాధారపు కుమారస్వామి, దుగ్గొండి మండలం మైసంపల్లికి చెందిన బైకాని రవి, ఆటో డ్రైవర్, ఐలయ్యకు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు.

'రైతులు ఏఈవోలను సంప్రదించాలి'

గీసుగొండ, జూలై 25 : రుణమాఫీ రాని రైతులు ఏఈవోలను సంప్రదించాలని ఏవో హరిప్రసాద్‌బాబు సూచించారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో రుణమాఫీ ప్రక్రియను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రూ. లక్షలోపు రుణం మాఫీ కాని రైతుల వివరాలను అందజేయాలని మేనేజర్‌ను కోరినట్లు ఆయన చెప్పారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ముదిరాజ్ కులస్తులు

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

కాశీబుగ్గ, జూలై 25: జనాభా ప్రకారం రాష్ట్రంలో అధికంగా ఉన్న ముదిరాజ్‌లను వెంటనే బీసీ–డీ నుంచి ఏలోకి చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తాటి వీరమల్లు, నీరటి సురేశ్, పెసరు ప్రకాశ్, పులి ప్రభాకర్, అల్లి వెంకన్న, బోడ కుమారస్వామి, రమేశ్, జి.రాజు, ఎల్లబోయిన తరుణ్ పాల్గొన్నారు.

Balaji Institute of Technology & Science
ISO 9001:2015 Certd. Inst. (AUTONOMOUS) Estd.: 2001
Laknepally, NARSAMPET, Warangal : 9866078590, 9866050044
Accredited by NBA (UG: CE, EEE,ME, ECE & CSE) & NAAC A+ grade
SPOT ADMISSIONS
B.Tech-II Yr. LATERAL ENTRY
The Candidates who have qualified in TGECET-2024 and possessing 44.5% and above (for OC) and 39.5% and above for (BC, SC, ST) in the relevant Diploma/ B.Sc. Examination are informed to attend the Institutional spot admissions for admission in to B.Tech II year Lateral Entry on 30.07.2024 at 10:00 am at the institute office for the vacant seats.
Attend with all Original Certificates, 1 set of Xerox copies and necessary fees.
The spot admissions will be made as per the guidelines issued by the Convener, TGECET-2024,
Courses : CIVIL, EEE, MEC, ECE, CSE, CSW, CSM, CSO & CSD
College Buses and Separate Hostel for Boys & Girls with in Campus - PRINCIPAL

SUMATHI REDDY INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best (SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA
SPOT ADMISSIONS : ECET 2024-25
Few seats are available in II-B.Tech (Lateral Entry) CSE, CSE(AI&ML) and CSE(DS), CSE(Cyber Security) and ECE branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on 30.07.2024 at 10:00a.m. Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee. Admissions will be made as per the guidelines issued by the Convenor, TSECET-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.
Date:26.07.2024 Sd/- Secretary & Correspondent

VAAGDEVI ENGINEERING COLLEGE
An Autonomous Institution (Accredited by NAAC with "A+" Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal - 506005, Telangana State.
SPOT ADMISSIONS ECET- 2024-25
Few seats are available in B.Tech : ECE, CSE, CSE(AI & ML) and CSE(DS) branches. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for spot Admission on 30.07.2024 at 11:00am. Students are advised to attend Spot Admissions with all Original Certificates and necessary fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGECET-2024
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.
Date: 25.07.2024 Sd/-Principal
College Code: VGWL | Contact No. 8886536969 | www.vecw.edu.in

రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

వరంగల్‌చౌరస్తా : కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లపై నిరసనలు

- తెలంగాణకు బీజేపీ మొండిచేయి చూపిందన్న కాంగ్రెస్
- రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపిన బీజేపీ నేతలు
- జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్
- ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో కేంద్రం దిష్టిబొమ్మ దహనం

వరంగల్ చౌరస్తా, జూలై 25: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్లపై జిల్లావ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ సర్కార్ మొండిచేయి చూపిందని కాంగ్రెస్, ఎంసీపీఐ(యూ) నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్ జిల్లాకు నిధులు కేటాయింపు సరిగా చేయలేదని బీజేపీ నేతలు మండిపడ్డారు.

బడ్జెట్‌లో జిల్లాకు నిధులు ఇవేనా ?

రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్‌కు సరైన నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దిష్టిబొమ్మను పోలీసులు లాక్కెళ్లడంలో బడ్జెట్ ప్రతులను కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు బడ్జెట్‌లో జిల్లాకు కేటాయించిన నిధులు మొత్తం కలిపి గాడిద గుడ్డును చేతిలో పెట్టారని విమర్శించారు. వరంగల్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు పొందిన కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే అసలు నైజాన్ని బయటపెట్టిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలు, రైతులను మభ్యపెడుతూనే వస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజలను మోసం చేయడంతోపాటు వరికి గిట్టుబాటు ధరపై రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమేనని మెలికపెట్టిందని విమర్శించారు. కల్లబొల్లి మాటలు చెప్పి రుణమాఫీపై రూపాయికో కండీషన్ పెట్టి తప్పించుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం పండిన పంటలో మూడో వంతు ధాన్యం మాత్రమే కొనుగోలు చేసిందని ఆరోపించారు. వరంగల్‌కు నిధుల కేటాయింపులో మొండిచేయి చూపిన కాంగ్రెస్‌కు ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి నిజాయితీ చాటుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ, నియోజకవర్గ, డివిజన్‌స్థాయి నాయకులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వరంగల్ చౌరస్తా : కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణ అభివృద్ధికి కనీస నిధులు కేటాయించకుండా బీజేపీ వివక్ష చూపడాన్ని నిరసిస్తూ ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రమేశ్ మాట్లాడుతూ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు మూకుమ్మడిగా రాజీనామా చేసి తమ చిత్తశుద్ధిని చాటాలని డిమాండ్ చేశారు.

కేంద్రంపై కాంగ్రెస్ నేతల ధ్వజం

నల్లబెల్లి: బడ్జెట్ కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నాయకులు కొమురారెడ్డి, కొంరెల్లి, రామ్మూర్తి, ఇంద్రారెడ్డి, బత్తిని మల్లయ్య, పురుషోత్తం, సంపత్‌రెడ్డి, అశోక్, బావుసింగ్, బత్తిని మహేశ్, సుమన్, వెంకట్, మోహన్, నరేశ్, కుమారస్వామి, రవీందర్ రావు, ఉపేందర్, రంజిత్, హుసేన్, సంబరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

కాశీబుగ్గ, జూలై 25: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు ఇస్తున్నట్లు కార్యదర్శి పీ నిర్మల తెలిపారు. శని, ఆదివారంతో పాటు బోనాల పండుగ సందర్భంగా సోమవారం సెలవు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

30న వరంగల్‌లో జాబ్ మేళా

కాశీబుగ్గ, జూలై 25: జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 30న నిరుద్యోగులకు ప్రైవేట్ సెక్టార్‌లో ట్రైనింగ్, ప్లేస్‌మెంట్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి చిలువేరు ఉమారాణి తెలిపారు. ఎల్ అండ్‌టీ కంపెనీలో సుమారు 350, కార్పెంటరీ 50, మాసోర్నీ 50, బార్ బెండింగ్ అండ్ స్టీల్ ఫిక్సింగ్ 50, ఎలక్ట్రీషియన్ 50, వెల్డింగ్ 50, ప్లంబరింగ్, శానిటరీ 50, స్కాఫోల్డింగ్ ట్రేడ్ 50 పోస్టులకు ఐటీఐ కోర్సు చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. 30న ఉదయం 10.30 గంటలకు సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

మార్వాడీ సమాజ్ జిల్లా అధ్యక్షుడిగా భగీరథ్ పాండే

వరంగల్ చౌరస్తా, జూలై 25: సిక్వాల్ మార్వాడీ సమాజ్ జిల్లా అధ్యక్షుడిగా భగీరథ్ పాండే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం వరంగల్ పోస్టాఫీస్ సెంటర్‌లోని నాగకన్య మందిరంలో ఈ ఎన్నిక జరిగింది.

అమర జవాన్లకు నివాళి

గిర్మాజీపేట, జూలై 25: మనదేశ భూ భాగంలోకి పాకిస్థాన్‌కు చెందిన వారు 1999లో అక్రమంగా చొరబడేందుకు యత్నించగా, భారత ఆర్మీ వీరోచితంగా పోరాడి గెలుపొంది 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయ్‌కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా యువ మోర్చా ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్‌చౌరస్తా నుంచి పోచమ్మమైదాన్ సెంటర్ వరకు కాగడాలతో ప్రదర్శన నిర్వహించి అమర జవాన్లకు నివాళులర్పించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్‌వీర్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సెంట్రల్‌జోన్ ఇన్‌చార్జి నాయిని మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పాల్గొన్నారు.

ఉద్యమకారుడు అహ్మద్‌ఖాన్ మృతి

పోచమ్మమైదాన్, జూలై 25: వరంగల్ 21వ డివిజన్ ఎల్ బీనగర్‌కు తెలంగాణ ఉద్యమకారుడు అహ్మద్ ఖాన్ గురువారం మృతి చెందాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మృతుడు తెలంగాణ ఉద్యమంలో నాయకులతో కలిసి చురుగ్గా పాల్గొన్నాడు. అహ్మద్ ఖాన్ మృతిపై స్థానిక నాయకులు, కార్యకర్తలు సంతాపం ప్రకటించారు.

వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

పర్వతగిరి, జూలై 25: కార్యదర్శులు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డీసీపీవో సంజీవరెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో గురువారం ఆయన సమీక్షించి వర్షాకాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో మాలోత్ శంకర్, ఎంపీవో శ్రీనివాసులు, నోడల్ అధికారి లింగారెడ్డి పాల్గొన్నారు.

ఎంజీఎం సూపరింటెండెంట్‌కు శుభాకాంక్షలు

వరంగల్ చౌరస్తా, జూలై 25: ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మురళిని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ కేఎంసీ ప్రతినిధుల బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ కేఎంసీ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంబి శ్రీనివాస్, డాక్టర్లు ప్రభాకర్, చిన్నికృష్ణ, హనుమంతరావు, రామ్మోహన్, రాజేశ్వరి, అర్చన, మాధవి, సునీత, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి/పర్వతగిరి, జూలై 25: రాయపర్తి మండలం పెర్కవేడుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తేరాల కొమురయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామానికి చేరుకొని కొమురయ్య మృతదేహం వద్ద నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బిల్ల సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్ రావు, చిన్నాల రాజబాబు, బొమ్మెర వీరన్న, ఆకుల సమ్మయ్య, బొమ్మెర పెద్దవీరస్వామి ఉన్నారు. అలాగే, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి తండ్రి బక్కయ్య మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని నాయకులు బిల్ల సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, నయీం, చెవ్వు కాశీనాథం, సుధాకర్ పరామర్శించారు. అంతేకాకుండా పర్వతగిరికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేరుగు వెంకన్న తల్లి ఎల్లమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జితేందర్ రెడ్డి, మాడుగుల రాజు, దేవేందర్‌రావు తదితరులు ఉన్నారు.

అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు

సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్ సత్య శారద

కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఖిలావరంగల్, జూలై 25: ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఇప్పటికే పట్టణాలు, మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలన కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వివిధ పనులపై కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సేవా కేంద్రం ఉదయం 10. 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు లేదా సవరణ కోసం వచ్చే వారు తమ వెంట ఆధార్‌కార్డు, విద్యుత్ సర్వీస్ నంబరు, గ్యాస్ కనెక్షన్ నంబరు, ఎల్పీజీ కస్టమర్ ఐడీ, మొబైల్ నంబర్‌ను తీసుకురావాలని సూచించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి ఉన్నారు.

లే అవుట్ కమిటీ సమావేశం

కలెక్టరేట్‌లో లే అవుట్ కమిటీ సమావేశం కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగింది. వరంగల్ పరిధిలోని పైడిపల్లి, రంగశాయిపేట, బొల్లికుంటలోని జీడబ్ల్యూఎంసీ లే అవుట్ అనుమతులు మంజూరు చేశారు. సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సీపీ వెంకన్న, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ రుణాలను త్వరగా రికవరీ చేయాలి

సుబేదారి, జూలై 25 : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి సమష్టిగా పని చేద్దామని బ్యాంకు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. చైర్మన్ అధ్యక్షతన గురువారం నక్కలగుట్టలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు లోన్ పాలసీ మేకింగ్ కమిటీ, జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. బ్యాంకు రుణ పాలసీపై మార్గదర్శకాలు, దీర్ఘకాలిక రుణాలు, డిపాజిట్లపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే రికవరీ చేయాలన్నారు. బ్యాంకు సీఈవో వజీర్‌సుల్తాన్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు జగన్ మోహన్, యాదగిరి, జీఎం ఉషశ్రీ, టెస్కాబ్ నోడల్ ఆఫీసర్ లత పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

చెన్నారావుపేట, జూలై 25: అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన తిమ్మరాయిన్‌పహాడ్ శివారు తండాలో గురువారం జరిగింది. తండాకు చెందిన ఉమేశ్(27) కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎంతకూ నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన అతడు బుధవారం ఉదయం ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

సమన్వయ సమావేశం

సంగెం, జూలై 25: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 15వ సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ వర్క్ ఆర్డర్లకు సంబంధించిన రికార్డులపై సామాజిక తనిఖీ అధికారుల సమక్షంలో చర్చించారు. తనిఖీ సభ్యులకు ఎఫ్ఏలు, టీఏలు సహకరించాలని ఎంపీడీవో రవీందర్ సూచించారు. సమావేశంలో ఎంపీవో కొమురయ్య, ఏపీవో గణేశ్, ఎస్‌టీఎం సాయినాథ్, ఎస్ఆర్పీ చెన్నకేశవులు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'వేతనాలు చెల్లించాలి'

నెక్కొండ, జూలై 25: మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది ఎనిమిది నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీవో సునీల్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు భూ క్యా నరేశ్, కార్మికులు వంగల శ్రీనివాస్, గజ్జల శివరాజు, పాషా, రాధాకృష్ణ, సతీశ్‌రాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాల ఏర్పాటు

నల్లబెల్లి/చెన్నారావుపేట, జూలై 25: వరుసగా ముసురు పడుతుండడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వైద్యాధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. గురువారం లెంకాలపల్లి, ముచ్చింపుల, ముచ్చింపులతండా, ధర్మారావుపల్లెలో నల్లబెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమాల్లో వైద్యాధికారులు మహంతి, నిఖిల, శ్రుతి, సిబ్బంది కవిత, రజిత, రజనా, సుమలత, సాంబమూర్తి పాల్గొన్నారు. చెన్నారావుపేట మండలంలోని ఎల్లాయగూడెంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మండల వైద్యాధికారి సరోజ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భవాని, సూపర్‌వైజర్ శివాజీ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కాశీబుగ్గ, జూలై 25: కాలనీల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ సూచించారు. గురువారం రాత్రి ఆయన వివేకానందకాలనీలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని అధ్యక్షుడు గాదం కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో వరుస చోరీలు జరుగుతున్నాయని స్థానికులు ఏసీపీకి వినతిపత్రం అందజేశారు. సమష్టి కృషితో కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను నివారించడంతోపాటు నిందితులను త్వరగా పట్టుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఇంతేజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

గీసుగొండ, జూలై 25: రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని మమునూరు ఏసీపీ తిరుపతి సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆమె రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గొడవలు, సెటిల్‌మెంట్లలో తలదూర్చొద్దన్నారు. కార్యక్రమంలో సీఐ గుగులోత్ బాబులాల్,